క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

క్రైస్తవులను అగౌరవపరిచిన ప్రభుత్వం

- నిరుపేదలకు క్రిస్మస్ గిఫ్ట్‌లు ఏవీ?
- కాంగ్రెస్‌కు క్రైస్తవులంటే ఎందుకంత చిన్న చూపు
- బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలను గౌరవించాం
- క్రిస్మస్ వేడుకల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ/చిట్యాల, డిసెంబర్ 25 : తెలంగాణలోని క్రైస్తవులను కాంగ్రెస్ ప్రభుత్వం అగౌరవపరిచి అవమానించిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని సీఆర్‌నగర్‌లో గల జీఎంఎస్ఎస్ చర్చి, సుభాష్‌కాలనీలోని బేతేస్థ ప్రార్థన మందిరంతోపాటు చిట్యాల మండలంలోని నైన్‌పాకలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో క్రిస్మస్ కేక్ కట్ చేసి, తనను ప్రతిఏటా క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానిస్తున్న పాస్టర్ రాజవీరుకు, క్రైస్తవ మత స్తులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు దీవెనలతో అందరూ సుఖసం తోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలనన్నారు. చేపట్టిన పనుల్లో విజయం సాధించాలని ఆ జీసస్‌ను మనసారా వేడుకుంటున్నానన్నారు. స్వరాష్ట్రంలో కేసీ ఆర్ సీఎం పగ్గాలు చేపట్టి ప్రతి ఏటా క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్ట్‌లు, ముస్లింలకు రంజాన్ గిఫ్ట్‌లు, హిందువులకు బతుకమ్మ చీరెలు ఇచ్చి గౌరవించామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవి ఇవ్వకుండా అన్ని మతాల ప్రజలను అగౌరవపరచిందన్నారు. యేసుప్రభు ఆశీస్సులు ఉండాలని బేతస్థ ప్రార్థన మందిరం పాస్టర్ రాజవీరు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని ఆశీర్వదించారు. నైన్‌పాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూక్యా మోహన్ కూతురు కర్ణవేదన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధూ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, మున్సి పల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్లు జక్కం రవికుమార్, ముంజంపల్లి మురళీ ధర్, బీఆర్ఎస్ నాయకులు బీబీ చారి, నాగుల దేవేందర్‌రెడ్డి, చాట్ల రాములు, పింగిలి రవీందర్‌రెడ్డి, వెన్నంపల్లి కృష్ణమూర్తి, తిరుపతి, గండ్ర యువసేన నాయ కులు శ్రీకాంత్ పటేల్, యాత్ నాయకులు ఆకుదారి మనోహర్, బానోత్ మహేశ్, భూక్యా హరీశ్, శ్రీరామ్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, నాయ కులు మడికొండ రవీందర్ రావు, కూర మైపాల్‌రెడ్డి, దాసరి తిరుపతి, చిలుమల రమణాచారి, కట్టెకొల్ల రాజు, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం : మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుండా అన్నపూర్ణ, సుమన్ దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవం బుధ వారం విజయ బాలాజీ గార్డెన్స్‌లో జరిగింది. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి నామకరణం చేశారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీఅధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి గొల్లపల్లి మాజీ సర్పంచ్ తోట మానస శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

గోదావరి జిలాలతో నియోజకవర్గం సస్యశ్యామలం

పంపు హౌస్ నుంచి జంగాలపల్లి చెరువుకు నీటి విడుదల చేసిన మంత్రి సీతక్క

ములుగురూరల్/తాడ్వాయి, డిసెంబర్ 25 : గోదావరి జలాల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రం పరిధిలోని రంగారావుపల్లి సమీపంలో ఉన్న పంపు హౌస్ నుంచి గోదావరి జలాలను జంగాలపల్లి బంజరు చెరువుకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుంచి కొత్తగూడ, గంగారం మండలాలకు గోదావరి జలాలు అందించి రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. పంపు హౌస్ నుంచి కాసిందేవిపేట మీదుగా కెనాల్ ద్వారా లక్నవరం సరస్సుకు నీటిని పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చంద్ర, అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మేడారంలో మంగళవారం రాత్రి కూలైన్లపై షెడ్ల నిర్మాణ పనులకు సీతక్క శంకుస్థాపన చేశారు. మేడారం జాతర ఈవో రాజేంద్రం, సిద్ధబోయిన జగ్గారావు, అర్రెం లచ్చుపటేల్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **TALALA UMAMAHESWARI SREEVALLI** W/o. **TALALA VENKATESH** R/o H.No: 31-3-783, Flat No. 304, Sri Datta Mansion, Parimala Colony, Road No. 10 Hanamkonda. 506370, T.G. Change my name from **NANDIGAMA UMAMAHESWARI SREEVALLI** to **TALALA UMAMAHESWARI SREEVALLI** for all purposes.

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రు: 8109994456.

NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777961 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777135
9182777135 MULUGU
9182777557 MAHABUBABAD
9182777565 JANGAON

చనిపోయిన కోతి వద్ద రోదిస్తున్న మరో కోతి

తల్లడిల్లిన మూగప్రాణం

ములుగురూరల్, డిసెంబర్ 25 : ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ఓ మూగప్రాణం త ల్లడిల్లిపోయింది. కురుస్తున్న వ ర్షంలో తడిసిన కోతుల గుంపు జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో ఓ కోతిని వాహనం ఢీకొట్టడంతో చనిపోయింది. దీంతో చనిపోయిన కోతి వద్దకు కోతుల వస్తూ రోదించడం పలు వురిని బాధకు గురిచేసింది. ఓ తల్లి కోతి తన పిల్లను కడుపు కిం త ఉంచుకొని చనిపోయిన కోతి వద్ద చాలా సేపు ఉండి వింత అరుపులు చేస్తూ రోదించింది. ఈ దృశ్యాన్ని 'నమస్తే తెలంగా ణ' కెమెరా క్లిక్ మనిపించింది.

ఉచిత కంటి పరీక్షలు

ఏటూరునాగారం, డిసెంబర్ 25 : మండల కేంద్రంలోని సా యిబాబా ఫంక్షన్ హాల్‌లో హైద రాబాద్‌కు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవా రం ఉచిత కంటి వైద్య శిబిరం ని ర్వహించారు. శిబిరంలో 30 మందికి ఉచితంగా కంటి శస్త్ర చి కిత్స చేసేందుకు తీసుకెళ్లేందుకు బస్సు ఏర్పాటు చేశారు. వారికి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం చేసి శస్త్ర చికిత్సకు పంపించారు. సిబ్బంది రాహుల్, ఆలయ కమి టీ చైర్మన్ ప్రభాకర్, కార్యదర్శి బచ్చు సతీశ్, కోశాధికారి చిందు కూరి వెంకట్రావు, అటికె సతీశ్, బట్టు రమేశ్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

ములుగురూరల్, డిసెంబర్ 25 : ములుగు మండలంలోని చింతకుంటలో డాక్టర్ పెరు మాండ్ల రామకృష్ణ షాలిని దంప తులు పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘుపెద్దలు యాకోబు, మరి ణం, జవహార్, జమ్ము, అబ్ర హం తదితరులు పాల్గొన్నారు.

ములుగురూరల్ : ములుగులో తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు

ఏటూరునాగారం : నీళ్లలో ఉన్న ధాన్యం రాశులు

అకాల వర్షం.. రైతన్న ఆగం

- ఇంకా కల్లాల్లోనే ధాన్యం
- అకాల వర్షంతో తడిసిముద్దయిన రాశులు
- మిర్చి, పత్తి రైతులకు తీరని నష్టం
- ఆందోళనలో అన్నదాత
- ప్రభుత్వం ఆదుకోవాలనివిన్నపం

గోవిందరావుపేట : వర్షానికి తడువకుండా ధాన్యం రాసులపై కప్పిన టార్పాలిన్లు

ములుగురూరల్/వాజేడు/గోవిందరా వుపేట/ వెంకటాపూర్/ఏటూరునాగా రం/కన్నాయిగూడెం/మహదేవపూర్ (కా శేశ్వరం)/గణపురం/ కాటారం, డిసెంబర్ 25 : తుఫాన్ కారణంగా మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షం బుధవారం రాత్రి వరకు కొనసాగింది. ఆగకుండా కురుస్తున్న వర్షంతో జయశంకర్ భూపాల పల్లి, ములుగు జిల్లాల రైతులు ఆగమ య్యారు. కొనుగోలు కేంద్రాల వద్ద బుధ వారం సైతం వ్యవసాయ మార్కెట్ కమి టీ అధికారులు టార్పాలిన్లు అందించకపో వడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ములుగు, జంగాలపల్లి, కాసిందేవిపేట, అంకన్నగూడెం, సర్వాపురం, మల్లంపల్లి తోపాటు మరికొన్ని గ్రామాల్లోని కొను గోలు కేంద్రాల్లో కొంత మేర ధాన్యం తడి సింది. రైతులు పరదాలను కిరాయికి తెచ్చుకొని రాసులపై కప్పుకున్నారు. అధి కారులు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పా లిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని రైతులు కోరారు. వాజేడు మండలంలోని పలు గ్రామాల్లో మిర్చి చేన్లలోకి వర్షపు నీరు చేరడంతో మొక్కలు వంగి విరిగిపో యాయి. మిర్చిపంట తెగుళ్ల బారిన పడు తుందని అన్నదాతలు ఆందోళన చెందు తున్నారు. ప్రగళ్లపల్లిలోని ధాన్యం కొను గోలు కేంద్రం వద్ద ధాన్య రాశులపై బర కలు, టార్పాలిన్ కవర్లు కప్పారు. మొరు మూరు కాలనీ వద్ద బస్తాల్లో ఉంచిన ధాన్యం తడవకుండా బరకలు రక్షణగా కప్పారు. గోవిందరావుపేట మండలంలో కురిసిన వర్షంతో రైతులు ఆందోళనకు గుర వుతున్నారు. ధాన్యం రాశులు కొంతమేర తడిసిముద్దయ్యాయి. పరదాలు కప్పారు. వెంకటాపూర్ మండల వాప్తంగా వర్షం కురువడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు తడిసిపో యాయి. మిరప, పత్తి చేలల్లో నీరు నిలిచి దెబ్బతిన్నాయి. ఏటూరునాగారం మండ లంలో కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. దీంతో రైతులు నష్టపో యారు. కేంద్రాలను ఎగుడు, దిగుడు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం వల్ల ఆర బోసిన ధాన్యంతోపాటు తూకానికి సిద్ధంగా ఉన్న బస్తాలపై టార్పాలిన్ షీట్లు కప్పినప్పటికీ నీళ్లు నిలిచి నష్టం వాటి ల్లింది. ఇక మిర్చి తోటలో ఉన్న పూత, కాత వర్షానికి రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. నష్టపో యిన తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా బుధవారం కురిసిన అకాలవ ర్షంతో పత్తి, మిరప, వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొనుగోలు కేంద్రం వద్ద ఆరబోసిన ధాన్యంపై బరకలు కప్పినా తడి సిపోయి పలువురు రైతులు ఇబ్బందులు పడ్డారు. మిర్చి పంట నేలవాలడంతో దిగు బడి తగ్గి అపారమైన నష్టం వాటిల్లుతుం దని, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు.

మహదేవపూర్ (కాళేశ్వరం) అకాల వర్షంతో మండల రైతులు దిగులు చెందు తున్నారు. కొలుగోలు కేంద్రాల్లో ఆరబో సిన ధాన్యం తడిసి నష్టం వాటిల్లనుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుగు, తామర వృద్ధి చెంది పిందెలు రాలిపోయి పంటలు దెబ్బతినే ప్రమాదముందని మిర్చి రైతులు తీవ్ర మనోవేదనకు గురవు తున్నారు.గణపురం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమయా నికి కాంటాలు కాక, లారీలు రాక ధాన్యం రాశులు తడిసిముద్దయ్యాయని రైతులు ఆవేదన చెందారు. నెలరోజులుగా కేంద్రాల నిర్వాహకులు పట్టించుకో కుండా, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించా రని, దీంతో వరి ధాన్యం పూర్తిగా తడిసిపో యిందని వారు ఆరోపించారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాటారం మండ లంలోని రేగులగూడెం, ధన్వాడ, శంకరం పల్లి, దేవరంపల్లి, గంగారం, కాటారం, గారెపల్లి, చింతకాని తదితర గ్రామాల పరి ధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఆరబోయగా వర్షానికి తడిసే పరిస్థితి తలెత్తింది. దీంతో రైతులు ఆరబోసిన వడ్లు తడవకుండా కుప్పలు చేసి వాటిపై పరదాలు కప్పడానికి తిప్పలు పడుతు న్నారు. చేలల్లో ఏరడానికి సిద్ధంగా ఉన్న పత్తి వర్షంతో తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భూపాలపల్లి జిల్లాలో వర్షపాతం వివరాలు..

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 25 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బుధ వారం ఉదయం 8గంటల వరకు 1.6 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదై నట్లు జిల్లా వాతావరణశాఖ అధికారులు తెలిపారు. జిల్లా పరిధిలోని మహదేవ్ పూర్, పలిమెల మండలాల్లో 1మి.మీ., మహాముత్తారంలో 2.8మి.మీ., కాటా రంలో 1.6 మి.మీ., చిట్యాలలో 1మి. మీ., టేకుమట్లలో 2.2 మి.మీ., మొగుళ్ల పల్లిలో 2.4మి.మీ., రేగొండలో 1.8మి. మీ., గణపురంలో 2.8మి.మీ., భూపాల పల్లి మండలంలో 1.4మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైనట్లు వారు తెలిపారు.

ములుగులోని కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన ధాన్యాన్ని కుప్పగా పోస్తున్న రైతులు

గణపురం : తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతు

కాటారం : పరదాలు కప్పిన రైతులు

మహదేవపూర్‌లో ధాన్యం రాశులు

వెంకటాపూర్ : రామప్పలో కురుస్తున్న వర్షం

కన్నాయిగూడెంలో ధాన్యం రాశులపై కప్పిన కవర్లు

వాజేడు : ప్రగళ్లపల్లిలో కప్పిన టార్పాలిన్లు

లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలు

వివరాలు వెల్లడించిన ఎస్పీ డాక్టర్ పీ శబరీష్

ములుగురూరల్, డిసెంబర్ 25 : ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ ఎదుట సీపీఐ మావోయిస్టు పార్టీ నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన సభ్యురాలు అలువ స్వర్ణ అలియాస్ స్వర్ణక్క బుధవారం లొంగిపోయారు. ఈ మేరకు ఎస్పీ తన కార్యాలయంలో సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం మల్కాన్ జిల్లా కలిమెల మండలం పొట్టేరు గ్రామానికి చెందిన స్వర్ణ 2000 సంవత్సరంలో కలిమెల ఏరియా కమిటీకి చెందిన కమాండర్ రామన్న ప్రోత్సాహంతో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో సభ్యురాలిగా చేరిందని తెలిపారు. అప్పటి నార్త్ తెలం గాణ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడైన చట్టిరాజా పాపయ్య అలియాస్ సో మన్న ప్రొటెక్షన్ టీమ్‌లో చేరి 3యేళ్లు సభ్యురాలిగా పనిచేసిందని అన్నారు. ఆ తర్వాత గినుగు నరసింహారెడ్డి అలియాస్ జంపన్న ప్రొటెక్షన్ టీమ్‌లో చేరి 5యేళ్లు పనిచేసిందన్నారు. 2005లో జనవరి 16న కర్ణగండి (రాంపూర్ అటవీ) ప్రాంత ఎదురుకాల్పుల ఘటనలో పాల్గొన్నట్లు తెలిపారు. అదే సం వత్సరం నవంబర్ 5న లింగాల గుట్ట(పాలదార గుట్ట)ఎదురు కాల్పుల ఘట నలో పాల్గొనగా బట్టు ఎలిశా అలియాస్ మమత మృతి చెందగా స్వర్ణ మరి కొందరు తప్పించుకున్నట్లు తెలిపారు. 2006లో అప్పటి నార్త్ తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీలో సోమన్న ప్రొటెక్షన్ టీమ్ కమాండర్ అయిన ము లుగు జిల్లా వాజేడు మండలం కొంగాల గ్రామానికి చెందిన కురసం సాయన్న అలియాస్ జగత్‌ను వివాహం చేసుకుందన్నారు. 2008లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది అప్పటి కేంద్ర కమిటీ సభ్యులైన యాప నారా యణ అలియాస్ హరిభూషణ్, రావుల శ్రీనివాస్ అలియాస్ రామన్నలకు ప్రొటెక్షన్‌గా పనిచేసినట్లు ఎస్పీ తెలిపారు. 2015లో వెస్ట్ బస్తర్‌కు బదిలీపై వెళ్లి నేషనల్ పార్క్ ఏరియా కమిటీలో ఏరియా కమిటీ సభ్యురాలిగా చేరి సంద్ర ఎల్‌వోఎస్ కమాండర్‌గా 2యేళ్లు పనిచేసిందని తెలిపారు. 2017లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ కార్యదర్శిగా ఉన్న తన భర్త జగత్ గుండం ఎదురుకాల్పుల్లో మృతిచెందగా స్వర్ణక్క మానసికంగా కుంగిపోవడంతో ఆరోగ్యం క్షీణించిందని అన్నారు. ఆ తర్వాత సంద్ర ఎల్‌వోఎస్ కమాండర్ పదవి నుంచి నేషనల్ పార్క్ ఏరియా కమిటీ జనతన సర్కార్ అధ్యక్షురాలిగా 2యేళ్లు వ్యవహరించి 2019 నుంచి ఇప్పటి వరకు కృషి విభాగం(వ్యవ సాయం) అధ్యక్షురాలిగా కొనసాగిందని అన్నారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీకి మనుగడ సాగించే అవకాశం లేదని, పార్టీ సిద్ధాంతాలు అర్థరహితమని తెలుసుకొని కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు స్వర్ణ లొంగిపోయిందని ఎస్పీ వెల్లడించారు. అజ్ఞాతంలో ఉన్న మిగతా సభ్యులు పోలీసుల ఎదుట లింగిపోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం స్వర్ణకు కొంత నగదును అందించారు. ఎస్పీ వెంట ఇన్‌చార్జి ఓఎస్డీ, డీఎస్పీ రవీం దర్, సీఆర్పీఎఫ్ బీఎన్-39 అసిస్టెంట్ కమాండెంట్ ఎం శ్రీనివాస్ ఉన్నారు.

మార్చిలోగా తాడిచర్ల-భూపాలపల్లి రోడ్డు పనులు

ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మల్లారంలో రైస్‌మిల్లు ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మల్హర్, డిసెంబరు 25 : మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్ల నుంచి కిష న్‌రావు పల్లె మీదుగా భూపాలపల్లి రోడ్డు పనులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి మార్చిలోగా రోడ్డు పను లను ప్రారంభించనున్నట్లు ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. బుధ వారం మంత్రి మండలంలోని మల్లారంలో రైస్ మిల్లు, పెద్దతూండ్లలో ఫెర్టిలైజర్ షాపును ప్రారంభించా రు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే నూతన సంవత్సరంలో రోడ్డుకు సంబంధించి అన్ని అడ్డంకులను తొలగించి మార్చి వరకు పనులు ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. రోడ్డు నిర్మాణంతో తాడిచర్ల, మల్లారం, పెద్ద తూండ్ల, చిన్నతూండ్లతోపాటు పలు గ్రామాల ప్రజల సమస్య తీరుతుందన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మండల వాసులకు, రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. నూతన సంవత్సరం అందరికీ అన్ని వి ధాలా కలిసిరావాలని ఆయన కోరు కున్నారు. పలువురు ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించా రు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాలతో సన్మానించారు. గాధంపల్లిలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు మండల రాహుల్ తల్లి నీలమ్మ అనారోగ్యంతో బాధపడుతుంటే ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, పార్టీ మం డల అధ్య క్షుడు బడితల రాజయ్య, మాజీ ఎంపీపీ చింత లపల్లి మలహల్‌రావు, ఎస్టీసెల్ జిల్లా అధ్య కుడు దండు రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ ఇప్పు మొండయ్య, వైస్‌చైర్మన్ ప్రకాశ్‌రావు, ఐత రాజిరెడ్డి, మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీని వాస్, సింగిల్ విండో డైరెక్టర్ తిలపతిరావు, అజ్మీరా సమ్మక్క, కిషన్‌నాయక్, కొండ రాజమ్మ, కెసారు, చంద్రయ్య, ఇందారపు చంద్రయ్య, రాజునాయక్ పాల్గొన్నారు.

మోకాళ్లపై సీఆర్టీల నిరసన

ఏటూరునాగారం, డిసెంబర్ 25 : తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవ డంతో సీఆర్టీలు బుధవారం మోకాళ్లపై కూర్చుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఐటీడీఏ సమీపంలో వారు చేస్తున్న సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందంటూ నినాదాలు చేశారు. సమ్మె శిబిరాన్ని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్యలు సందర్శించి తమ సంఘీ భావం ప్రకటించారు. కార్యక్రమంలో యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి కొండ చెంచయ్య, మండల నాయకులు మడి చిట్టిబాబు, చింత లక్ష్మయ్య, సీఆర్టీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొడెం రవీందర్, జిల్లా అధ్యక్షుడు కొండ రామయ్య, ప్రధాన కార్యదర్శి ధరంసోతు రాజు, కార్యవర్గ సభ్యులు, కోశాధికారి గట్టిపల్లి శ్రీనివాస్, భూక్యా రాములు, వాసం శేఖర్, లాలూ ప్రసాద్, వట్టం ఏకాంబరం, చాప రవి, పార్వతీ, సుహాసిని, లక్ష్మీ పాల్గొన్నారు.





ములుగు రూరల్ : మంత్రి సీతక్కకు యేసు ప్రభువు చిత్ర పటాన్ని అందిస్తున్న క్రైస్తవులు

కృష్ణకాలనీ : కాసింపల్లి చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్న క్రైస్తవులు
- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు
- వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ములుగురూరల్/వాజేడు/వెంకటాపు రం(నూగూ రు)/ఏటూరునాగారం/మంగపేట/గోవిందరావుపేట/ప లిమెల/టేకుమట్ల/మహదేవపూర్(కాళేశ్వరం)/కాటారం /గణపురం/భూపాలపల్లిరూరల్/కృష్ణ కాలనీ/మొగుళ్లప ల్లి, డిసెంబర్ 25 : జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నా రు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల్లో యేసు బోధనలు వినిపించారు. ములుగు జిల్లా కేంద్రంలోని హోలీ మినిస్ట్రీస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ లోని చర్చిలో, గోవిందరావుపేట మండలంలోని సోమల గడ్డ క్రాస్ వద్ద ఉన్న పీఎన్ఆర్ గార్డెన్‌లో రోలి, ప్రేమరా జ్‌ల ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. భూపాలపల్లి పట్టణంలోని మంజూరునగర్, బాంబులగడ్డ, సుభాష్‌కాలనీ, జంగేడు, కాకతీయకాలనీ, శాంతినగర్, కాశింపల్లి, కొంపెల్లి చర్చి లలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని క్రైస్తవులకు శుభా కాంక్షలు తెలిపారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, పట్టణం నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేయిస్తున్న బీజేపీ నాయకులు

ఘనంగా వాజ్‌పేయి శత జయంతి

ములుగురూరల్/కాటారం, డిసెంబర్ 25 : ములుగు జిల్లా కేంద్రంలో భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహార్ వాజ్ పేయి శత జయంతి వేడుకలను గాంధీచౌక్ వద్ద బీజేపీ జిల్లా అధ్య క్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం ప్రభుత్వ దవాఖానకు చేరుకొని రోగులకు వైద్యాధికారుల చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త సురేందర్, శ్రీలమంతుల రవీంద్రచారి, జినుకల కృష్ణాకర్‌రావు, భూక్యా జవహర్